సేంద్రియ వ్యవసాయ పద్ధతులు
Kokku Ashok Kumar
Ph : 9866192761

# కలుపు నియంత్రణలో ప్రత్యామ్నాయ పద్ధతులు .

I) సహజ ఆచ్ఛాదనము.

II) తక్షణ నివారణకు గరళ కంఠ కషాయం.

III) ముందస్తు నివారణ.

రసాయన గడ్డి మందులు (Herbicides) వాడరాదు. గ్లైఫోసెట్ దాని ఉప ఉత్పన్న కాలు పిచికారి చేసినప్పుడు పైపైన కలుపు మొక్కలు మాడిపోతాయి కానీ వాటి వేర్ల మూలాలు చావవు, మళ్లీ మొలకెత్తి ఇబ్బంది చేస్తాయి మళ్లీ కలుపు మందు కొడుతూ నే ఉంటాము. దీని ప్రభావంతో పంటకు రోగనిరోధక శక్తి కోల్పోయి ఎన్నో రకాల తెగుళ్లు సోకుతాయి. ముఖ్యంగా మొక్క బలహీనపడడము వల్ల వివిధ రకాల వైరస్ తెగుళ్లు వస్తాయి. వీటి నివారణకు మనము ఫెర్టిలైజర్ షాప్ కు వెళ్లి రకరకాల పురుగుమందులు కొని డబ్బులు వృథా చేసుకుంటాము, దాని వెంట క్యాన్సర్ లాంటి రోగాలు కొని తెచ్చుకుంటారు నేల సారం దెబ్బతింటుంది. జీవరాశి మనుగడకు నష్టము కలిగిస్తాము. దానివల్ల ప్రకృతిలోని జీవ జాతుల్లో సమన్వయం లోపించి ఇవన్నీ అనర్థాలు వస్తున్నాయి రైతులు అప్పులపాలై నష్టపోతున్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానములో కలుపు నియంత్రణ మరియు కలుపును ముల్చింగ్ లాగా వినియోగించడము గురించి అవగాహన చేసుకోవాలి.

అటక మామిడి, వెన్న దేవి , ఎలుక చెవి కూర, కామంచి ఆకు, తుమ్మి కూర, పులి చింతాకు , చెంచలాకు, గంగ పాయల కూర,తెల్ల గలిజేరు, పొన్నగంటి కూర లాంటి ఆకు కూరలు ... తుంగముస్తి, రెడ్డిగారి నాను బ్రాలు మొక్క,నేల ఉసిరి, చిలక ముక్కు ఆకు, బ్రహ్మ ఆమ్లక, నేల బీర,పల్లేరు కాయ లాంటి ఆయుర్వేద విశేషాలు ఉన్నవి , ఎన్నో రకాల ఔషధ మొక్కలు ఇలాంటివి అన్నీ వానలు పడగానే... పొలము గట్ల మీద, చెట్ల మధ్య వాటంతట అవే మొలుస్తాయి.... వాటి విత్తనాలు మట్టిలో అలానే ఉంటాయి. మళ్ళీ వానలు పడగానే మొలుస్తాయి. వీటిని ఎవరూ నాటరు.... గడ్డి మందులు ( Herbicides) వాడుట వలన ఇటువంటి మొక్కలు అంతరించి పోతున్నాయి. ఈ మొక్కలు మన తర తరాల సంపద. వీటిని మనము మన తరువాతి తరాల వారికి అందించ వలసి ఉన్నది.

1. మొక్కల మధ్య నియమిత దూరము పాటించడము.

2. కోనోవీడేర్ లేదా బ్రష్ కట్టర్ సహాయముతో కలుపు మొక్కలు తీసివేసి అక్కడే మట్టిలో కలిసేట్లు చేయాలి.

3. వానా కాలము మొదలు అయిన తరువాత అనగా జులై, ఆగస్టు, సెప్టెంబర్ ఈ మూడు నెలలూ కలుపు తీవ్రత ఎక్కువ ఉంటుంది. మిగతా సమయాలలో అంత తీవ్రత ఉండదు.

4. మొక్కల మధ్య పోటీ అనేది ఎండ / గాలి, వెలుతురు కోసము ఉంటుంది. అంతే కాని భూమిలోని పోషకాల కోసము ఉండదు. అందువలన కలుపును చూసి భయపడవలసిన అవసరము లేదు.

5. ప్రధాన పంట ఒక వరస క్రమములో ఉన్నప్పుడు మరియు వాటి ఎత్తు రెండు అడుగులు కంటే ఎక్కువ అయిన తరువాత ... అక్కడ ఉండే కలుపు మొక్కలు అన్నీ సజీవ ఆచ్ఛాదన (live mulching) లాగా ఉపయోగ పడతాయి. అందువలన నీటి వినియోగము బాగా తగ్గుతుంది. ప్రకృతి వ్యవసాయానికి ఎంతో ఉపకరించే వానపాముల సంచారానికి ముల్చింగ్ చాలా మంచిది.

6. తోటల మధ్యలో, పెద్ద చెట్ల మధ్యలో జూన్ - సెప్టెంబర్ మధ్య కాలములో మొలిచే కలుపు మొక్కలను అలానే ఉండనీయాలి. ఇవి సజీవ ఆచ్ఛాదన ( live mulching) లాగా ఉపయోగపడి ఎక్కువ వాన నీటిని భూమిలో దాచిపెడతాయి. సెప్టెంబర్ తరువాత మిగిలి ఉన్న మొక్కలను దున్నడము ద్వారా మట్టిలో కలువనీయాలి. ఆ తరువాత అంతర పంటలను వేసుకుంటే మంచిది.

7. వయ్యారి భామ (ఇంగ్లీష్ గడ్డి) లాంటి కలుపు మొక్కలు వానలు పడగానే అంటే జూన్ నెలతో మొదలు అయ్యి సెప్టెంబర్ వరకు తీవ్రముగా మొలుస్తాయి. వీటిని నియంత్రించడానికి తులసి, సబ్జా, కొండ పిండి ఆకు, డయాన్స లాంటి మొక్కల విత్తనాలు మే నెల చివరి వారంలో పొలము గట్ల మీద, దారుల వెంట జల్లాలి. వానలు పడగానే ఈ మొక్కలు ముందుగా మొలిచి... వయ్యారి భామ మొక్కలు ఎక్కువ రాకుండా ఆపుతాయి. అలా రెండు సంవత్సరాలలో వయ్యారి భామ లాంటి కొన్ని కలుపు మొక్కలను పూర్తిగా నిమంత్రించవచ్చు.

8. వ్యవసాయము నుండి వచ్చే వ్యర్థాలను తగుల పెట్టవద్దు. వాటిని dry mulching లాగా వాడుకోవచ్చును. ముఖ్యముగా తోటలలో Dry mulching వలన కలుపు నియంత్రణ సులువు అవుతుంది. అలానే నీటి వినియోగమును తగ్గించవచ్చు.

# సమగ్ర కలుపు నివారణకు ఘరలఖంట కషాయం.

💯 % వేర్లతో సహా ముదురు కలుపు మొక్కలు బీడు భూముల్లోవి/ తుంగ గడ్డలు (ఐదు, ఆరు గంపలు) వీలైె నన్ని సేకరించుకోవాలి. మన చేలలో ఉన్న కలుపు మొక్కలు అన్ని రకాలు ఉండే లాగా చూసుకోవాలి.

తేలికైన విధానం ఏమిటంటే పంటలు నాటుకునే ముందు వర్షాకాలము నేలను దున్నుతున్నప్పుడు తేలికగా ఖర్చులేకుండా పెద్ద మొత్తంలో కలుపు మొక్కలు సేకరించు కోవచ్చు.

వరి మల్లలో దుక్కి దున్ని నీళ్ళు పెట్టినప్పుడు తుంగ గడ్డలు నీటిపై తేలియాడుతూ ఉంటాయి నాట్లు వేయక ముందే వాటిని సులభంగా సేకరించుకోవాలి

ఒక్క ఎకరా నేలలో కనీసం ఒక్క ట్రాక్టర్ లోడ్ తుంగ గడ్డలు మూడు టన్నులు ఉంటాయి.)దుక్కి దున్నినప్పుడు సునాయాసంగా సేకరించ వచ్చు.

ముదురు తుంగ గడ్డలు,వయ్యారిభామ,గునుగుగరిక,పాయిలాకు మొదలగు ఎన్నో రకాల కలుపు మొక్కలు ఉంటాయి. వాటి వేర్లు,కొమ్మలు, ఆకులు,పూవులు మొదలగు అన్ని భాగాలు, అన్నిరకాల కలుపు మొక్కలను పెద్ద ఎత్తున సేకరించుకోవాలి, మనచేల్లో లేనివికూడా సేకరించుకోవచ్చు. (ఒక ట్రాక్టర్ లోడ్ 10నుండి15kg లపైన బయోచార్ బొగ్గు పొడిగా మారుతుంది) వేర్లకి మట్టి పోయే లాగా నీటితో కడిగి పచ్చి వాటిని ముక్కలు ముక్కలుగా చేసి ఇనుప డ్రమ్ము,ఆయిల్ లేక దాంబర్ డ్రమ్ము లో పోసి,కాళ్ల తో తొక్కి గాలి చేరకుండా కుక్కుకోవాలి,నీళ్ళు పోయకూడదు. రెండు లేక మూడు గంటల లోపు మాత్రమే పెద్ద మంటతో ఉడక పెట్టాలి . పచ్చి మొక్కలు వాటి ఆవిరితో ఉడికి పచ్చి ముద్దగా తయారు అవుతాయి పచ్చిగానే ఉంటాయి. దూరంనుండి కర్రతో మూత తొలగించాలి, ఆవిరి బయటకు వెళ్లి బయయఉన్న ఆక్సిజన్ లోపలకి వెళ్ళనిచ్చి మంట ఎక్కువ చేసి ఒక గంట లోపు వేడి చేస్తూ కలియబెట్టాలి. కొంచెం చల్లారిన తరువాత పట్టా/కవర్/టార్పాలిన్ పైన పోసుకుని ఒకరోజు ఏండబెట్టుకోవాలి. ఏండినముద్దను నిప్పులు గా మారు వరకు వేయించాలి లేదా అందులో కొంచెం పెట్రోల్ చల్లి అగ్గిపుల్ల తో మంటబెట్టి కూడా బొగ్గుగా మార్చు కోవచ్చు, తెల్లని బూడిద గా మారే వరకు చూడవద్దు. చల్లారినతరువాత (చార్ కోల్ పౌడర్ గా మారుతుంది) మెత్తటి బొగ్గు పొడిగా మిక్సీ లో నూరుకుని ఏన్ని సం.లు అయినా నిలువ చేసుకోవచ్చు.

## II ) గరళ కంట కషాయం ఫార్ములా :

ఒక కిలో కలుపు మొక్కల బొగ్గు పొడి కి ఒక కిలో చెక్కర, 5 లీ. పచ్చి పాలు (గేదె/జెర్సీ/దేశీయ ఆవు/expiry ఐన పాల పాక్కేట్ / పగిలిన పాడు అయిన పేకెట్ పాలు )ఏవైనా సరే కలుపు కొని దానికే మూడవవంతు నీళ్ళు పోసుకోవాలి.

200లీ. డ్రమ్ము లో కనీసం 5kg ల బొగ్గు పొడి+5kg ల చెక్కర+25 లీ. పాలు కలుపుకుని మిగతా బాగం 150 Ltrs నీరు కలిపి పది రోజులు కలియబెట్టాలి. కలపడానికి బ్లెండర్ సహాయం తీసుకుంటే చాలా సులువుగా ఉంటుంది. లేదా కర్రతో కానీ పంపు గొట్టం/గన్ నాజిల్ యొక్క ఫిల్టర్ జాలి తీసివేసి గొట్టం టాంకు లో పెట్టి మోటార్ స్టార్ట్ చేసి కనీసం 15 నిమిషాలు మూడు పూటలా గిలకొట్టు కోనివ్వాలి. మొదటి రోజు పాలు విరిగి పోయి, రెండవ రోజు ఉదయం పెరుగుగా మారుతుంది తరువాత మజ్జిగ గా మారి దాని పైన తెల్లని వెన్నపూస పైకి తేలుతుంది. మూడవ రోజు నెయ్యిగా/క్రూడాయిల్ , బయో ఫ్యూయల్ గా మారుతుంది, కనీసం మూడు రోజులు గిలకొట్టాలి . ఎన్ని రోజులు మురగ/మగ్గ పెడితే అంత శక్తివంతంగా తయారు అవుతుంది.

ఒక kg కలుపు మొక్కల బొగ్గు పొడి తో తయారైన ద్రావణము గరిష్టముగా 400 లీ(200లీ డ్రమ్ములు రెండింటి లో) నీటిలో కలుపుకోవచ్చు. 5 కేజీల కలుపు బొగ్గు పొడితో తయారు అయిన గరళ కంట కషాయం గరిష్టముగా 10 డ్రమ్ము లకు అంటే 2000 లీటర్ల లోపు నీటికి కలుపుకొని పిచికారి చేయాలి.

కనీసం మూడు రోజులు కరిగించాలి మొదటి రోజు మూడు పూటలా కొంత సేపు కలియదిప్పితే పైన తెట్టలాగా వస్తుంది, రెండవ రోజు నూనె పొరలా వస్తుంది,మూడవ రోజు ముదురు నీలి రంగు నల్లని ఘాటైన ద్రావణముగా మారుతుంది. ఎన్ని రోజులు ఉంటే అంత ఘాటుగా అవుతుంది.

ఐదు నుండి పది కేజీల కలుపు మొక్కల బొగ్గు పొడిని డ్రమ్ములో మగ్గ బెట్టి గరళ కంఠ కషాయము తయారు చేసుకున్న చో మంచి ఫలితం వస్తుంది కొంచెం గా తయారు చేసుకుని ప్రయోగిస్తే లాభం లేదు ఎందుకంటే ఐదు ఆరు రోజులకు ఒకసారి కలుపు మొక్కల వేర్లు తడిచే లాగా భూమిలోకి దిగేలా గా లేత కలుపు మొక్కలకు నాలుగు ఐదు సార్లు నెల రోజులు పిచికారి చేయవలసి ఉంటుంది.

ట్రాక్టర్ల కు అమర్చే పెద్ద టాంక్లు 500లీ,1000 లీ. అంతకన్నా పెద్ద తొట్టిలో తయారు చేయడం చాలా తేలిక ..బ్లెండర్ / పెద్ద ప్రెషర్ గొట్టాలు ఉపయోగిస్తూ పెద్ద మొత్తంలో తయారు చేసుకోవచ్చు. కలుపు మొక్కల బొగ్గు పొడి,చెక్కర,పచ్చి పాలు ఫార్ములా ప్రకారం వాటి నిష్పత్తిలో పరిమాణం పెంచు

కోవాలి. బాగా కలిపి నూనె కరిగేలాగా కనీసం  మూడు రోజులు గిలకొట్టాలి ఎన్ని రోజ లైనా ఫరవాలేదు.

బాగా కలుపుకుంటూ ప్రెషర్ పంపు తో కలుపు మొక్కల వేర్లకి దిగేలా పిచికారి చేసుకోవాలి. ప్రధాన పంట మొక్కలపైన పడ్డ ఏమి కాదు. రెండో వారం నుండి కలుపు క్షీణించి పోతుంది కలుపు మొక్కల పెరుగుదల ఆగి పోయి ప్రధాన పంట ఏపుగా పెరుగుతుంది .ప్రతివారం తప్పనిసరిగా పిచికారి చేయాలి. మూడు వారాల్లో అన్నిరకాల కలుపులు పోతాయి. ముదురు కలుపు   తాకితే ఊడిపోతాయి. వేర్లు అన్ని చనిపోతాయి. తుంగ కలుపు మాత్రం 7 వారాల వరకు పాక్షికంగా నశిస్తుంది.

నశించిన కలుపు మొక్కల నుండి సూక్ష్మ, స్థూల పోషకాలను ప్రదాన పంటలు  గ్రహిస్తాయి. కలుపు ఏలా క్షీణిస్తే అలా ప్రధాన పంట వృద్ధి పొందుతుంది.

ఒక కిలో కలుపు బొగ్గు పొడితో తయారు ఐన ఘరలఖంట కషాయం ఒక బస్తా యూరియా/DAP తో సమానం. పోషకాలు రెండవ పంటకు కూడా నిలువ ఉంటుంది. నేల కార్బనశాతం గణనీయముగా పెరుగుతుంది.

తుంగ జాతి కళుపుకి ఏడు గడ్డలు ఉంటాయి ప్రతివారం క్రమం తప్పకుండా కలుపు మందు పిచికారి చేస్తే ఏడు వారాల్లో కొంత శాతం నశిస్తాయి. రెండో సం. లలో గడ్డలు మొత్తం నశిస్తాయి. మళ్ళీ కలుపు రాదు. ఈ తుంగకి కలుపు మందు ప్రత్యేకంగా చేసుకుని పిచికారి చేసుకోవాలి దీని శాశ్వత నివారణ కష్టముగా ఉంటుంది.  తుంగ గడ్డలనుండి తయారు చేసిన బూడిదే విభూతి చాలా ఆయుర్వేద మందుల్లో, సుగంధ  ద్రవ్యాలలో  ఉపయోగిస్తారు.

Gloopiest ,2-4D మొ. లగు కలుపు నివారణ రసాయనాలు వారం రోజుల్లో పై కలుపు ఆకులు మాడ్చి వేర్లకు ,గడ్డలపై ఏలాంటి ప్రభావం చూపవు. కానీ వాటినుండి పక్షం రోజుల తరువాత రెట్టింపుగా కలుపు వృద్ధి చేస్తాయి. ఈ రసాయనాల ప్రభావం తో ప్రదాన పంట బలహీనపడి ఏన్నోరకాల చీడపీడలు సోకుతాయి,నేలలోని మిత్ర సూక్ష్మజీవులు,వానపాములు, మిత్ర పురుగులు అన్ని చనిపోయి నేల గిడసబారిపోతుంది మనకు కూడా కాన్సర్ లాంటి పెద్ద రోగాలను ఇస్తుంది.

దీనికి పూర్తిగా వ్యతిరేక దిశలో ఘరళఖంటకాషాయం వేర్లను,గడ్డలు క్షీణింప చేసి అన్నిరకాల పోషకాలను ప్రధాన పంటలకు అందిస్తాయి.

Kokku Ashok Kumar
Ph : 9866192761

వరికి మడిలో ఒకరోజు ముందు నీరు తీసివేసి పిచికారి చేసి మర్నాడు నీరు పెట్టాలి.

## III ) మళ్ళీ  కలుపు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా పాటించాలి

పశువుల పేడ,జీవామృతం నేరుగా పంట పొలాలకు ఏట్టి పరిస్థితులలో ఇవ్వకూడదు. పచ్చి, మగ్గిన పేడలో కలుపు విత్తనాలు గణనీయముగా ఉండి సీడ్ బాల్స్ గామారి నిద్రావస్థలో ఉండి ప్రదాన పంట తో సమానముగా వాటి పోషకాలు తీసుకుంటూ దశలవారీగా పెరుగుతాయి. వాటిని అరికట్టడం మనకు సాధ్యం కాదు...

కానీ ఓకే ఒక మార్గం DOCTER SOIL/VAM సహజ ,natural DAP  రైతు స్థాయిలో కనీస ఖర్చుతో తయారు చేసుకోవాలి పశు పేడ నేరుగా ఎట్టి పరిస్థితుల్లోనూ నేలకు ఇవ్వకూడదు ఆ పెడ దిబ్బపై పై mycorrhiza/VAM తో విత్తన శుద్ధి చేసి నవ ధాన్యాలు పెంచుకోవాలి. నెల తరవాత దిబ్బపై పెరిగిన కలుపు మొక్కలు అన్నింటి ని వేళ్ళతో సహా సేకరించి వాటిని కాల్చి బొగ్గు పొడి బూడిద గా మార్చి ఆ పొడిని అదే పేడ దిబ్బలోనే కలుపుకోవాలి.

**HMTV లో వచ్చిన పాత వీడియోలు ఎడిటింగులో సరిగా రాలేదు, అలా చేస్తే కలుపు అసలే పోదు.**

మీరు స్వయంగా అతి తక్కువ కర్చు తో మీ ఇంటి వద్ద లేదా పొలములో నే సహజ సేంద్రీయ వనరులను తయారు చేసుకోవాలి, అన్ని రకాల పద్ధతులను నేను video లో పెట్టాను క్రింది లింక్స్ లో చూడగలరు. మొదటగా YouTube Channel Subscribe చేయండి.

1) YouTube Channel :
https://www.youtube.com/c/NaturalFarmingSolutionsAshokKumar/?sub_confirmation=1

2) Website: http://www.ashokanaturals.in

3) డాక్టర్ సాయిల్ : https://youtu.be/oqSojxsZ-mk

4) EPF's : https://youtu.be/XdkmIk4COys

5) EPB's : https://youtu.be/v7ykcjYWNQY

6) NSKE / OSKE 50000 ppm : https://youtu.be/a2KAYHkdG6c

7) అమృత ద్రావణం  : https://youtu.be/Khl29ZdOqHM

8) ఆర్గానిక్ UREA : https://youtu.be/rVVFltk2ots

Kokku Ashok Kumar.

సేంద్రీయ వ్యవసాయం

సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు

KOKKU ASHOK KUMAR
PH : 9866192761

Hyderabad.

Ph. +91 98661 92761